పల్లవి: వెళుతున్నా వెళుతున్నా మౌనంగా వెళుతున్నా వెళ్ళాలని లేకున్నా దూరంగా వెళుతున్నా
నామనసు నీ నీడలో వదిలేసి వెళుతున్నా నాకలలు నీ దారిలో పారేసి వెళుతున్నా
నా కన్నీళ్లను నీ గుమ్మంలో ముగ్గేసి వెళుతున్నా||2||
వెళుతున్నా వెళుతున్నా మౌనంగా వెళుతున్నా వెళ్ళాలని లేకున్నా దూరంగా వెళుతున్నా

ఒకే పెదవితో పదములు ఎప్పుడు పలకవని ఒకే పదముతో పరుగులు ఎప్పుడు సాగవనీ
ఒకే చేతితో చప్పట్లన్నవి మోగవనీ ఒకే మనసుతో ముచ్చట్లన్నవి తీరవనీ
జతలోన రెండు మనసులు వుండాలి ఎప్పుడైనా జతలోన రెండు మనసులు వుండాలి ఎప్పుడైనా
ఇకపైన నేనే రెండుగా విడిపోయి వెళుతున్నా
వెళుతున్నా వెళుతున్నా మౌనంగా వెళుతున్నా వెళ్ళాలని లేకున్నా దూరంగా వెళుతున్నా

వస్తున్నా వస్తున్నా నీకోసం వస్తున్నా నీలోన దాగున్న నాకోసం వస్తున్నా
నీ మౌన రాగంలో మంత్రమై వస్తున్నా నీ ప్రేమ యాగంలో జ్వాలనై వస్తున్నా
నీ మెడలోన నిత్యంనిలిచే సూత్రాన్నై వస్తున్నా
అణువణువణువున ఎగసిన అలలను నేడే గమనిస్తున్నా
ఆ అలలను కలలుగ మలిచిన మహిమే నీదని గుర్తిస్తున్నా

కలలకు వెల్లువ రప్పించి ఊహకు ఉప్పెన అందించి ఆశల అలజడి పుట్టించి
అన్నింటిని ప్రేమకు జత చేసి నీ మది నది చేరగా కడలిని నేనై కదిలొస్తున్నా
నీ మౌన రాగంలో మంత్రమై వస్తున్నా నీ ప్రేమ యాగంలో జ్వాలనై వస్తున్నా
నీ మెడలోన నిత్యంనిలిచే సూత్రాన్నై వస్తున్నా


Contributed By: NaniSweety